గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No N. 45 | హైదరాబాదు—దక్కన్. | REGISTERED No M 2185

సంపుటము ౨ } ప్రభవ సంవత్సర ఆషాఢ శు॥ ౭ బుధవారము. (౬ జూలై ౧౯౨౭) { సంచిక ౧౮.

ఆరోగ్యసాధనములు

యస్. రామకృష్ణారెడ్డిగారు

మనమతి భద్రముగా కాపాడుకొనుచున్న యీ శరీర మెవ్విధంబున నిర్మింపబడినదో యిది గ్రహించుట యుత్తమము.

శరీరమస్థి పంజరముచేతను, కండరముల చేతను, రక్తనాళముల చేతను, నరముల చేతను, సమకూర్పబడినది. ఇంతియేకాక పైనుండి నయనానందము కలిగించునట్టి చర్మముచే నలంకరింపబడినది. ఈ అస్థిపంజరము శరీరము నందలి యవయవములను రక్షించుటకు ముఖ్యకర్తవ్యములను నెరవేర్చుచున్నది.

ఇట్టి పేర్మాతి శరీరము, అద్భుత కల్పితమగు శరీరము నెట్లు అభివృద్ధి యగునో యించుక గమనింతము.

ఆరోగ్య పద్ధతులను మరియు శరీర సాధనల యొక్క తోడ్పాటుచే కడువేగముగ నభివృద్ధి పరచవచ్చును. మొదట కొన్ని ఆరోగ్య పద్ధతులను వివరించెదను.

వాయువు సూర్యరశ్మి:—ఇవి భగవంతుని కృపచే యెల్లరకు ఉచితముగా నొసంగబడినవి. ఈ అమూల్యములగు వానిని ఉచితముగా పొందగలిగినప్పటికీ యెల్లరు వానిని మనఃపూర్వముగా నాహ్వానించుటలేదు. అందుచేతనే జన్మ పర్యంతము పూర్వులు సంపాదించిన ద్రవ్యమును వైద్యుల పాలుచేయుచు రోగులుగా యుండుటకైనను విశ్రాంతిలేక కష్టపడుచున్నారు. శుద్ధమైన వాయువును పీల్చుట చేతను, సూర్యరశ్మిని పొందుట చేతను నఖశిఖ పర్యంతము ప్రవహించుచున్న రక్తము దేహమునకు పుష్టికరముగ జేయును. అందుకొరకు సాధ్యమైనంత వరకు శుద్ధవాయువును పీల్చుచుండవలయును. మరియు సాయంకాలపు యెండను కాచవలయును. అధమపక్షమున ప్రాతః సాయంకాలములందు యుద్యానవనముల విహరింపవలెను. పట్టణముల గదులలో శుద్ధవాయువు ప్రవేశించునట్లు కిటికీలను తెరచి యుంచుట. [illegible] మనము ప్రముఖ [illegible].

నీరు:—నీరుకూడ పైదానివలె ఉచితముగ నొసంగబడినది. నీరు వలన ననేకులు రోగ పీడితులగుట మనము ప్రతిదినము చూచుచున్నారము. గత్తర, మందజ్వరము, నారి, మొదలగు వ్యాధులు నీటివలననే కలుగుచున్నవి. ప్రతిదినము మనము త్రాగుటకుపయోగించు నీరును నొక యరగంటకాలము కాచి, వడియగట్టి త్రాగినచో ననేక వ్యాధులనుండి విముక్తి బొందినవారమగుదుము.

ఆహారము:—భోజనము తలంపునకు వచ్చినప్పుడెల్ల భుజింపరాదు. వేళప్రకారము భుజించుట యుత్తమము. ప్రతిదినమును కొద్దికొద్దిగా తినవలెను. ఇట్లు దినమునకు నాలుగు పర్యాయములు భుజింపవచ్చును. ఎప్పుడును జీర్ణకోశము నిండుగా తినరాదు. అట్లు చేసినచో మిక్కిలి త్వరగా ఆహారము జీర్ణమగును. అందుచేత దేహమునకు యెక్కువ బలము కలుగును. ఆహారము ముఖ్యముగా మూడు విధములచే సమ్మిశ్రము కావలయును. అవి చమురు వస్తువులు, పిండి పదార్థములు మరియు పండ్లరసము. చమురు వస్తువులు దేహమందు ఉష్ణవస్తువులుగా మారి చర్మముచివరవరకు ఉష్ణము కలుగజేయుచున్నవి. కనుక వానికి ఉష్ణకృత్తులు యనిపేరు. ఇట్లే యితర వస్తువులు కూడ దేహమునకు సహాయము చేయుచున్నవి. అందుచేతనే శరీరము యెల్లప్పుడు ఉష్ణముగా నుండును.

శరీర మభివృద్ధి పరచవలయునన్నను, ఆరోగ్యముగా నుండగోరినను పైవస్తువులు పుష్కలముగా నుండు ఆహారమును భుజింపవలెను. శాకములు పక్వముగా యుండవలయును. మితఆహారి వికమున్ను, మరియు నది మిక్కిలి బలము నిచ్చునదిగా నుండవలయును. భుజించినది జీర్ణమగువరకు నేమియు తినరాదు.

ఇక శరీరసాధన, దాని యొక్క ఉపయోగములను చర్చించెదను.

వ్యాయామము పలువిధములు. ఎవ్విధమగు దేహపరిశ్రమ వ్యాయామమనబడును? సాము, కసరత్తు, విలువిద్య, మున్నగునవి, వ్యాయామములు. మన దేశములో ప్రాచీనకాలమున యిట్టి వ్యాయామము ననేకులు మిక్కిలి యభ్యసించుచుండెడివారు; ముఖ్యముగ నేలినవారు మరియు వారి సంతతిలో నెవరు నిదానము లేకుండిరి. పురాణ స్త్రీలుకూడ గరడి గమునందు పగవారిని జయించి సాముచేసి రాజ్యము నిలుపుకొన్నారని చరిత్రలవలన మనము వినుచున్నారము. అట్టి శిక్ష మన హిందూదేశమున అంతరించుటయే ప్రముఖ్యము స్థాపనకాక మనుష్య ప్రసిద్ధికెక్కియుండినది. ఇప్పుడున్నచో పాశ్చాత్య దేశపు యాటలను ననుసరించుటచే పవి నతి యగును.

ఈత:—మన దేశములు నీటియందు మిక్కిలి ప్రవీణులు. దినమునకు పలుమార్లు నీటులు నీటిచర్మాల కట్టు జట్టములలో నొకటుట. ఇట్టి దేహశ్రమ మిక్కిలి లాభకరము. ఈదుట వలన పర్యాయములను బలము కలుగును. దినమున కొకమైలు సరిగా నడచిన యెడల దేహమునకు ఆరోగ్యము కలుగజేయును.

వ్యాయామము చేయునప్పుడు నొసలునందుష్ణము పుట్టించును. ఆ యుష్ణముచే కండ్లలో నున్న కొన్ని వస్తువులు మారును. ఉష్ణము ౩౮—రం డిగ్రీల వరకు హెచ్చునప్పుడు కండరములు గట్టిగా నగును. ఈ విధముగా కండ మారుటచే దానికి సంబంధించిన రక్తనాళములను నరములు ముట్టును.

అందుచే చర్మముకూడ నెక్కువ రక్తము పొంది నిగనిగలాడును. తత్కారణమున శరీర వృద్ధి యగును. ఆరోగ్యము కలుగును మరియు వృద్ధి యగును.

ఇట్టి వ్యాయామమునకు బలమగు నాహారమును. ప్రాణాయామము కొంతవరకు కావలసిన యంతమెల్ల రకు తెల్లమే. ఈ కండరముల వించిన దిక్కొనకట్టు. అతిరొద్దన, ఇంద్రియ నిగ్రహము. దీని వలన దీని యెడల వ్యాయామము నిష్ప్రయోజనము. కాన బ్రహ్మచర్యమతి యవసరము. గృహస్థాశ్రమములో నుండి మితసంభోగములుగా నుండవలయును, అధిక సంభోగము చేసిన దేహపటుత్వము తగ్గి సమస్త రోగముల పాలగుదురు, కనుక ఇంద్రియ నిగ్రహము శరీరారోగ్యవృద్ధికి సహాయకారియని తెలియవలసి యున్నది.

ఈ ఇంద్రియ నిగ్రహము కొఱకు సంకల్పశక్తి వృద్ధిచేయ వలయును. ఇంద్రియ నిగ్రహము చేయలేనివారు సంకల్పశక్తి సాధ్యము చేసికొనజాలరు [illegible] జయించినవారు. ఇట్టి యూహలను జయించు శక్తి గలవారు, ఇట్టుల జేయుటవలననే గదా మన పెద్దల వలన గొప్ప కార్యములు జరిగినవి.

వ్యాయామములు [illegible] దేహము వెలుపలను లోపలను [illegible] నవి వస్తువులను [illegible].

[illegible] వాతావరణము [illegible] దేహ సుఖమునకు పదార్థముల [illegible] బాలవృద్ధ [illegible] వ్యాయామము.

స్నానము:—ఎల్లప్పుడు స్నానము చేయవలెను. [illegible] చెప్పుట [illegible] అలవాటు, మరియు [illegible].

చలిదినముల, [illegible] సుఖముగా [illegible] స్నానము చేసినచో [illegible] దేహ పరిశ్రమ [illegible] విశ్రాంతి [illegible] స్నానము [illegible] భోజనానంతరము

స్నానము చేయరాదు. అట్లు చేయు తలంపు నీకున్నచో మూడు గంటలు నిదుర చేయవలయును. భోజనము చేయగానే స్నానము చేసినయెడల అన్నము జీర్ణము చేయు రక్తము చర్మమునకు వచ్చును గనుక అజీర్ణమగును. స్నానము, సుఖముగా అరగంట పూర్వమే చేయుట మంచిది. రోగము, [illegible] వలన [illegible] రోగములు కలుగుచున్నవి. కనుక [illegible] జాగ్రత్తతో పలు వారు శుద్ధి పరచుడు.

విశ్రాంతి:—దినమంతయు కష్టపడిన దేహము రాత్రి విశ్రాంతి పొందవలసినదే. కనుక ప్రతిదినము [illegible] రాత్రి పూటనే [illegible] గంటల వరకు నిదురపోయిన [illegible] ప్రాతఃకాలమున లేచుట మంచిది. స్త్రీలు పురుషులకన్న నొకగంట యెక్కువ నిద్రపోవచ్చును. చిన్నవారు వారి వయసును బట్టి నిద్రించవలెను. ఆరు మాసముల [illegible] శిశువు దినమున [illegible] గంటలవరకు నిద్రించుట మంచిది. నిద్రించుటకు వెళ్ళినపుడు మనసునందు [illegible] చింతయున్న యెడల సరియైన నిదుర రాదు. అందువలన దేహమునకు విశ్రాంతి కలుగదు. [illegible] గంటలకు పరుండి [illegible] లేచి [illegible] కృత్యముల నెరవేర్చినచో మనస్సునకు ఉత్సాహము కలుగజేయును, మరియు దేహారోగ్యము కలుగజేయును.

బట్టలు:—[illegible] ముఖ్యముగా [illegible] ఆరోగ్యమునకు బట్టలు కట్టవలెను. చినిగిన [illegible] [illegible] దేహమున [illegible] ఆరోగ్యము కలుగును, మరియు [illegible] [illegible] జెందును.

చిన్నలనుండి పెద్దలవరకు శుభ్రమైన బట్టలు తెల్లగాను వదులుగా నుండుట మంచిది. అట్లున్నచో గాలి యుపు దుస్తులలోనుండి దేహమునుండి వెడలిన చెమటను యావిరి రూపమున తీసివేయును. కనుక [illegible] యెల్లప్పుడు నొకవిధ ఉష్ణమును కలిగియుండును. ఇవి వసరమైన గుడ్డలు అలంకార భూషణముగా నుంచుకొన కుము.

ఎట్టి దురభ్యాసములు గాని చేయరాదు. సారాయి, నల్లమందు, గాంజా మున్నగు వస్తువులను వాడుట కలిగిన యెడల నరముల యొక్కయు, దేహము యొక్క పటుత్వము లెగ్గి అకాలమరణము ప్రాప్తించును. కావునట్టి దురభ్యాసముల దూరము నుండుము. సర్వదా మనస్సును తృప్తిగా నుంచి చిరునవ్వు ముఖమునందు పొడజూపిన ఆయుష్షు యభివృద్ధి జెందును.

ఆరోగ్యమే మహాభాగ్యము. దానిలోపము అనేకములు కలవు, ముఖ్యముగా బలహీనతను కలిగించ యును, ముదిమిని మారకము చేయును, [illegible] మగును, మరియు యిహసౌఖ్యము [illegible]. ఇట్టి ఉత్కృష్టదేహమును నశింపజేయుట న్యాయమా! [illegible] దేహము [illegible] [illegible] [illegible] కష్టించి [illegible] బొందుడు.

వివిధ విషయములు

కీ. శే. కాళ్లకూరి నారాయణరావుగారు

మహాకవియని బిరుదు బొందిన వీరు కీర్తిశేషు లయిరని తెలుపుటకు చింతిల్లుచున్నాము. వీరు ప్రాచీన గాథలను సంబంధించిన నాటకములే గాక, సాంఘిక నాటకములు రచించి దేశసేవ భాషాసేవ జేసిన కవిశ్రేష్ఠులు. పరమేశ్వరుడు వీరి యాత్మకు శాంతి నొసగుగాక!

కార్యనిర్వాహక సభ రాజీనామా నొసంగవలయును

సాంబమూర్తి గారు నాగపూరునందుపన్యసించుచు సాయిమను రాయలు కమిషను యొసుట రాజ్యాంగ నిర్మాణము తయారు చేసి పెట్టిన యెడల లాభము లేదనియు, మద్రాసు కాంగ్రెసు నందు స్వరాజ్యమను పదమునకు సంపూర్ణ స్వాతంత్ర్యమని తీర్మానించవలయుననియు, జాతీయ సభ కార్యనిర్వాహక సభ్యులు రాజీనామా నొసంగవలయుననియు వాక్రుచ్చిరి

షాంఘాయి

నాన్కింగు ప్రభుత్వము వారు భోగవస్తువులపై పన్ను హెచ్చించిరి. విదేశీయులు దీనికి ప్రతికూలురై యున్నారు

కాథియవాడు రేవులతగాదా

ఇంతవఱకు జాంసాహెబు గారు తమ రేవులయందు ఎగుమతి దిగుమతులపై పన్నులు విధించుచుండిరి. దొంగతనముగ వస్తువులు వచ్చుచున్నందున తమకు నష్టము కలుగుచున్నదని పాటి వెంకట రమణ ... ... ఉద్యమము కలిగించుకొనిరి. వారు వర్తకుల ముఖ్యుల స్థాపితమగు వారసమ్మతి గన్న గ్రంథాలయము ... సాహెబుగారి కొన్ని ... ... సందర్భమున మహాసభ గూడెను. కాని బ్రిటిషు ప్రభుత్వము వారి సూచనలు దేశీయ ప్రభుత్వమంగీకరించలేదు. జాంసాహెబు గారీవిషయము నానా రాష్ట్ర ... ప్రవేశపెట్టుటకై తలంచియున్నారు. వారు కొలది రోజులలో లండను నగరము పోవుచున్నారట

డిసెంబరులో రంగు భేదము

కొలది దినముల క్రింద ఎడింబరో యందు భారతీయుల తెల్లవారి హోటళ్లకును, నృత్యసంఘములకును రానీయకుండ నిషేధించి యుండిరికదా! దీని గూర్చి విచారణ జరిగెను. తత్ఫలితముగ నిప్పుడు భారతీయులు కొన్ని షరతులపైన హైవానిలో చేరుటకు అనుజ్ఞనివ్వబడినది.

"నాయకు" పత్రికా సంపాదకుని విడుదల

కలకత్తా మెజస్ట్రేటు గారు నాయకు పత్రికా సంపాదకుని నిర్దోషియని తీర్పు గావించెను. పత్రిక యందు ప్రచురింపబడిన వ్యాసములు ప్రభుత్వమునకు వ్యతిరేకము గావట. ... ... గారి ... విమర్శించుచున్న వదియు ఇతరదేశములందు అధికారుల ... ... చేయుచున్నప్పుడు నాయకు పత్రికా పాఠకు ... ... భాష యుపయోగించెదరనియు వాక్రుచ్చిరి.

చీనా పరిస్థితులు

గత పదిహేను రోజులలో కొన్ని మార్పులు కలిగినవట. జాతీయ సేనానుల రాయబారము జరుగుచున్నది. జనరలు చేంగ్ కై షేక్ ఫెంగు యు సియాంగు గార్లకు రాజీ కుదురునని తోచుచున్నది. హాంకో, నాంకింగు ప్రభుత్వముల మధ్య రాయబారములు జరుగుటలేదు. షాంఘైకి ఒక యుద్ధ నౌక బ్రిటిష్ సైనికుల రక్షణార్థము పంపబడినది. కొన్ని యుద్ధ నౌకలు చీనా రేవుల వీడుచున్నవని విదేశాంగ మంత్రి పార్లమెంటునందు జెలిపెను

భారత నౌకాదళము

భారత నౌకాచట్టమును చక్రవర్తి గారంగీకరించిరి. దీని వ్యయమును భారత ప్రభుత్వమే భరించవలయును. బ్రిటిష్ సామ్రాజ్య రక్షణార్థ ముపయోగింపబడును.

బరోడా విశ్వ విద్యాలయము

కమిటీవారు విశ్వ విద్యాలయము స్థాపించుటకు తీర్మానించిరి.

జస్టిసు పక్షము కాంగ్రెసు

కోయంబుత్తూరునందు జరిగిన అవసర బ్రాహ్మణేతర మహాసభయందు జస్టిసు పక్షము వారితర పక్షములయందును, కాంగ్రెసు యందును చేరవచ్చునని తీర్మానింపబడినది. రాష్ట్రీయ స్వాతంత్ర్యము లభించువఱకు జస్టిసు పక్షసభ్యులు మంత్రి పదవుల స్వీకరింపవలదని తీర్మానించిరి. ప్రస్తుత మద్రాసు గవర్నరు గారి పట్ల విశ్వాస రాహిత్యము సూచించిరి

ముత్యములు

మంచిజాతి మున్నెల దంతములలో ముత్యములు దొరకుచున్నవని ... ... ఉత్తమజాతి యేనుగుల నెఱి మొదటి తలకు, బ్రహ్మాండమనని మన పూర్వీకులు ... ... అవతల యున్నది.

ఇగ్లండు రష్యా సంఘర్షణము

దీనివలన భారత దేశమునందు సైనిక వ్యయము హెచ్చుననియు, బ్రిటిష్ ప్రభుత్వము సైన్యమును, మారణ యంత్రములను వృద్ధిజేయుననియు, అందుచే భారత దేశమునకు నష్టము కలుగుననియు జమ్నాదాసు మెహతా గారభిప్రాయ పడుచున్నారు.

అ. భా. అస్పృశ్యతా నివారణ సభ

ఈ మహాసభ జూలై ౩౧వ తేది బెంగుళూరునందు సేటు జమ్నాలాలు బజాజు గారి యాజమాన్యమున జరిగినది. నాయక ప్రముఖులు సభ నలంకరించి యుండిరి. డా. బ. డాక్టరు రామారావుగారు స్వాగత మొసంగిరి. మాలవ్యగారు అస్పృశ్యతా నివారణావశ్యకత నిరూపించుమైనారు. ప్రభుత్వము వారవలంబించిన విధానమును ప్రశంసించిరి.

నాంకింగు ఘోరము

రెండు చీనా నౌకలు పేలుటచే ౧౦౦ మంది చీనావారు మృతులయిరి. పెక్కుమంది నీటిలో మునిగిపోయిరి. చియాంగుకై షేకు గారు సహాయము చేయుచున్నారు.

ఆస్ట్రేలియా యూగోస్లావు తగవు

... ... విడుదల చేయబడెను. అందుచే, ఈ రెండు దేశముల మధ్యగల తగవు సమసిపోయినది.

అస్పృశ్యులు సత్యాగ్రహము చేయ సమకట్టుట

జలజఘా ప్రేక్షుపయందు అగ్రవర్ణముల వారు అస్పృశ్యుల చెరువునందు తెచ్చుకొనుట కాటంకపరచిరి. అందుచేతవారు బొంబాయి నగరమున సభ జరిపి సత్యాగ్రహ మవలంబించుటకై తీర్మానించిరి.

అల్లూరి సీతారామరాజు జన్మదినోత్సవము

రాజమహేంద్రవరమునందు పితూరి నాయకుడును బ్రిటిషు ప్రభుత్వముదోక్కులోని బల్లెము వలె నుండిన అల్లూరి సీతారామరాజు గారి స్మారకార్థము గౌరవ నియములగు రామదాసు పంతులు గారి యాజమాన్యమున సభ జరిగినది. ముద్దూరి అన్నపూర్ణయ్యగారు, రామరాజు గారు స్వరాజ్యమే వాంఛించుచుండిరనియు, అతని త్యాగము, దేశభక్తి చిరస్మరణీయమనియు నుడివిరి.

శంకరాచార్యుల యుద్బోధ

బొంబాయి నగరమున బెల్గాము జగద్గురు స్వామి శంకరాచార్యులు గారిట్లుపన్యసించిరి.—

శంకరాచార్యులు గారి బోధ ప్రకారము ప్రజలు నడవవలెనని హిందూ మహాసభ స్థాపింపబడినది. "జీవింపుడు, ఇతరులను జీవింపనిండు" అను నది హిందూ మతముఖ్యోద్దేశము. ప్రతి విజ్ఞానమునకును ప్రత్యేక పద్ధతులు గలవు. హిందూ మతము విశాలమయినది. జాతీయాభివృద్ధికి హిందూ మతమాటంకపరచదు. మనలో గల వైషమ్యములను తొలగించుకొనవలయును, లేనిచో ముందు పశ్చాత్తాప పడగలరు

నాగపూరు సత్యాగ్రహము

నాగపూరు నగర కాంగ్రెసు సభ జరిపి మహాత్ముని శాసనమనుసరించి సత్యాగ్రహమొక నెలవఱకాపబడినది. మహాత్ముడు సత్యాగ్రహము జరుపుటకు కత్తులు, కటారులు, లాటీలు, పట్టుకొని తిరుగుట శాంతియుద్ధతత్త్వమునకు విరుద్ధమనియు, ఇందువలన ఆయుధ శాసనోల్లంఘనము కాజాలదనియు తెలపరచియున్నారు.

దక్షిణ ఇండియా ఖద్దరు ప్రదర్శనము

ఈ ప్రదర్శనము గాంధీ మహాత్ముడు బెంగుళూరునందు జూలై ౩౧వ తేదిన ప్రారంభించెను. ఈ ప్రదర్శనమునకు అధికారులు పెక్కుమంది వచ్చిరి. మహాత్ముడు ప్రారంభోపన్యాసమునందు రాటము యొక్క ఆర్థిక విలువ సమగ్రముగ సభ్యులకు తెలుపరచిరి. ఖద్దరును వ్యాపారము ప్రతికూలయు బీదలకు చెందుననియు, దరిద్ర నారాయణుల సేవజేయుటయనియు, మానవ సేవయే దైవసేవ యని యుద్బోధించిరి. గత ఆరు సంవత్సరములకన్న నిప్పుడు ఖద్దరు ఉత్పత్తియు, విక్రయమును హెచ్చినదనియు, ౧౯౨౭ మునకు ౨౩ లక్షల రూపాయల ఖద్దరు తయారై ౨౧ లక్షలది విక్రయింపబడెననియు, ౫౦ వేల మంది నూలు వడికిరనియు, సూచించిరి. ఖద్దరుకు విరోధము లేనప్పుడు తనపై అభిమానము కలిగి ... ... యు, ఖద్దరు పట్ల విశ్వాసము గలవారికే ... ... ననియు వాక్రుచ్చిరి. ప్రజల ఆర్థిక స్థితులు చక్కబరచుటకు ఖద్దరే శరణ్యమనియు, సర్వజనులు విశేష పరిశ్రమయు, మూలధనమును వినియోగించవలెననియు, గ్రామములకు పోయి రాట్నముల గూర్చి బోధించవలయుననియు, ఇతరులు కవిసము సర్వదా ఖద్దరు కట్టవలయుననియు కోరుచు యుపన్యాసము ముగించిరి.

గోలకొండ పత్రిక
ప్రభవనామ సంవత్సర ఆషాఢ శు॥ ౭
బుధవారము

గ్రామ పునర్నిర్మాణము

గ్రామములను పునరుద్ధరించవలయునని అన్ని రాజకీయ పక్షముల వారును అంగీకరించియున్నారు. నాయకులు వేదికలపై నెక్కి యుత్సాహపూరితములగు ఉపన్యాసములు పట్టణములయందు చేయుచున్నారే కాని పల్లెలకు బోయి కార్యరంగమునకు దిగువారు కానరారు. వారికి పరస్పర తగవులకే తీరిక కలుగుటలేదు. ఇండియా శాసనసభ్యులు కమీషను పైవారి దృష్టికేంద్రీకరించినది. [illegible] విచారించుచున్నారు. వారి యాలోచనలకు నెరవేరునో [illegible] విదితము చేయుగలరు.

శాంతినికేతనము వారు గ్రామపునర్నిర్మాణమునకై అనుభవజ్ఞులచే శిక్షణనిచ్చుచున్నది. అసంఖ్యాకులగు [illegible] బోర్డులున్నను, గ్రామములభివృద్ధి చెందుటకు తగిన సూచనలు గావించియున్నారు. అవి యెల్లరు గమనింపదగినవి. వివిధ రాష్ట్రములవారు ఆ సంస్థకు విద్యార్థులను పంపుచున్నారు. [illegible] దేశమునకు గ్రామములే ఆటపట్టు. అట్టి గ్రామములు గూర్చి మనము చేయింపగలదు. ఇంతవరకు పట్టణములకే ప్రాముఖ్యము నొసంగుటచే పల్లెలు పాడుబడినవి. అనారోగ్యమునకు నిలయములయినవి. మూఢులకు స్థావరము లయినవి. దురాచారములు ప్రబలుచున్నవి. మూఢాచారములు [illegible] నడుచున్నవి. కనుక ప్రతిరాష్ట్రమునందును ప్రజానాయకులు మొదట గ్రామముల దుస్థితి బాపుటకై బద్ధకంకణులు గావలయును. గ్రామపంచాయతీలను స్థాపింపవలయును. ఆరోగ్యసూత్రములను బోధింపవలయును. ప్రతి పల్లెయందును ప్రాథమిక పాఠశాలలు నెలకొల్పవలయును. దానికితోడు వ్యవసాయమును గూర్చియు, గృహపరిశ్రమల గూర్చియు శిక్షణ నొసంగవలయును. అపుడె దేశమునకు గొప్పయైన సంపద చేకూర్చుకొనగలదు. అపుడే భారతదేశము తోడి దేశములతో సరిసమానముగ ప్రపంచమునందు ప్రకాశించగలదు. ఇట్టితరుణము త్వరలోనబ్బు గాక!

కీ॥ శే॥ పావులపర్తి నరసింహారావుగారు.

సుంకవు శాఖాసహాయ కమిషనరులును, ఆంధ్ర ప్రముఖులును నగు శ్రీయుత పావులపర్తి నరసింహారావుగారు ఉపకార వేతనమును స్వీకరించినప్పటినుండి వ్యాధిగ్రస్తులై యుండిరని మేమిదివరకే తెలిపి యుంటిమి. నగరములోని సుప్రసిద్ధ డాక్టర్లును, ఆయుర్వేద యునాని వైద్యులును రోగమును కనిపెట్టి చికిత్స జేసిరనియు మేము ప్రకటించియుంటిమి కాని, తానొకటి తలంచిన దైవమొకటి తలంచును, వస్తుటుల శ్రీ నరసింహారావు పంతులుగారు హటాత్తుగ నేటిదినము ఉదయము ౭ గంటలవేళ పరలోకగతులైరని తెలుపుటకు మేమెంతయు చింతిల్లుచున్నాము. పరమేశ్వరుడు వారి ఆత్మకు శాంతియు, వారి బంధువర్గమునకు దుఃఖోపశమనంబును కలిగించుగాక!

పరిషత్తు

సికంద్రాబాదు [illegible] వ్యవహారము [illegible] చెందినట్లు తెలియుచున్నది.

బందిపోటు దొంగలు పట్టుబడుట

ఇంతవరకు బాటసారుల బాధించుచున్న [illegible] దొంగలలో ౭ గురు జిల్లారక్షక శాఖవారు పట్టుకొనిరి. దొంగలు ఖైరతాబాద ప్లేగు క్యాంపువరకు గద్వాల నుండి అపహరించి తెచ్చిన ధనము దాగించుకొనుచుండిరట. ఒక ముసలి స్త్రీ అది చూచెనట. దొంగలు ఆ స్త్రీ పోయి పోలీసువారికి చెప్పునని భయమొంది దానిని వెంటనే హత్యజేసిరట.

ఇస్లామియా విజ్ఞానము

శ్రీ నిజాం ప్రభువుగారు శాంతినికేతనమునకు దయచేసిన ఒక లక్ష రూపాయల విరాళముచే ఇస్లామియా విజ్ఞానము గలపుటకు [illegible] బోధింపబడినది.

ప్రభువుగారి ఫర్మాను

ఇంతకు పూర్వము మజ్లీసులయందు [illegible] వారు మొహర్రం గాథ [illegible] చెప్పుచు [illegible] కూడదని శాసింపబడియుండెను కదా! ఇపుడే ప్రభువు [illegible] కలదో [illegible] తెలుపుటకేమి [illegible] జీవితము [illegible] ప్రకటింపబడియున్నారు.

స్థానిక వృత్తాంతములు

టీకాల ఆసుపత్రి

సికింద్రాబాదు వందు ధాన్యపు [illegible] సమీపమున టీకాల ఆసుపత్రి నిర్మించుటకై కంటోన్మెంటు ప్రభుత్వమువారు రూ॥ ౭౫౦౦ లు అంగీకరించిరి.

కోర్టు ఆఫ్ వార్డ్సు కమీషన్

ఈ శాఖవారి అధీనమునున్న ఇస్టేటులు అనగా జాగీరుదారుల కొరకు సైనిక కార్యదర్శి [illegible] సమదుయార్ జంగ్ బహద్దరు, భూమ్యాదాయ శాఖ కార్యదర్శి [illegible] టాస్కర్ న్యాయమూర్తి [illegible] హింయారుజంగ్ బహాదరుగార్లు, సభ్యులుగల కమీషన్ నియమింపబడినది. వీరు జాగీరుదారుల దరఖాస్తులపైన విచారించి యే ఇస్టేటులు కోర్టువారి అధీనమునుండి తొలగింపబడవలయునో తెలుపుదురు.

రెసిడెంటుగారు

గౌరవనీయులగు ఎస్. ఎం. [illegible] గారు సిమ్లాకు జూలై నెల [illegible] తేది చేరియున్నారు.

సివిలుసర్వీసు పరీక్ష

ఈ సంవత్సరము హైద్రాబాదు సివిలు సర్వీసు తరగతి పరీక్ష నిజాం కాలేజీయందు [illegible] వరకు జరుగును.

బ్యాంకు రేటు

[illegible] నుండి బ్యాంకు రేటు మూటికి ౩-౪-౦ కలదు. [illegible] సంవత్సర మీదినములలో ౫॥ ౭౭

[illegible]ల మార్పులు

[illegible] రహీమాజా సా॥ మదద్గారు నిజాం [illegible] మరట్వాడీనుండి బాగాత్ [illegible] కాపైనను, మౌల్వీ సయ్యద సిరాజుద్దీన్ సా॥ బాగాత్ నుండి కల్యాణికిని, భవాని ప్రసాదుగారు కల్యాణి నుండి [illegible], గులాం [illegible] సా॥ [illegible] నుండి [illegible], మౌల్వీ సిరాజొద్దీన్ సా॥ [illegible] నుండి మదద్గారీ [illegible] [illegible] మార్చబడిరి.

ఆసియా విద్యావేతనము

మూడవ విద్యావేతనము సయ్యదు యూసిఫ్ సా॥ బి. ఎ. కు అర్థశాస్త్ర [illegible] నేర్చుకొనుటకును, నాలుగవది మహమ్మద్ అహ్మదు సా॥ వైద్యవిద్య కొఱకును ఇవ్వబడినది.

గుల్బర్గా న్యాయవాదుల అభియోగము

గత [illegible] అభియోగము ఉన్నత న్యాయస్థానమున [illegible] ఇరుపక్షముల న్యాయవాదులు [illegible] యుండిరి. ఒక విద్యార్థి [illegible] సమయము [illegible] విద్యార్థులలోనేర [illegible] న్యాయవాదులు [illegible] [illegible] పట్టికనుండి తొలగింపవలసినదని [illegible] కాని [illegible] జరుగ [illegible]

మహబూబు నగరము
[స్వకీయ విలేఖరి]

వర్షములు

క్రిందటి వారము వర్షములు రెండుచక్కనివి కురిసినవి మాయూరి చెరువుకొక కొంతనీరు వచ్చినది చివర కురిసిన వాన జిల్లాయంతయు గలదని యనుచున్నారు పంటలమీద యాదమునకే వర్షాగమన మగుచున్నది

రాకపోకలు

మాజిల్లా కలెక్టరుగారగు ఫఖర్ యారు జంగ్ బహద్దరు గారు మఖ్తల్ ప్రాంతమునకు పోరాపోయి క్రిందటి వారమే దయచేసిరి పోలీసు డైరెక్టరు గార గు మిస్టర్ ఆర్ ట్వ్యాలింగుగారు వనపర్తి ప్రాంతముపో యి యచటినుండిచటికివత్తురని తెలియుచున్నది నెమ్మ దిగాధూళినిండిన బల్లల గుడిని, చెరుచెరు గదులుపాతి వానికే గట్టుచున్నారు మాయూరిలోని పోలీసు స్టేషను లవారు

మార్పులు

స్థానికోన్నత పాఠశాల ప్రధానా ధ్యాపకులగు మిస్టర్ ఆలావుద్దీన్ అహమద్ గారు బి ఏ (ఆనర్సు) వారంగల్లు కాలేజి అసిస్టెంటు లెక్చరరుగా నాగస్టులో హైద్రాబాదునకు మార్చబడనున్నరని తెలిసినది సాక్షర స్థాపకులగు శ్రీయుత తాతాచారిగారును మా యూరి ఆసుపత్రినుండి ఆయ్యంగారు, నిజామాబాదునకు మార్పబడి వెడలిపోయిరి

ప్రశంసాపత్రము

శ్రీయుత మాడపాటి హనుమంతరావు పం తులుగారును శ్రీమాడపాటి వెంకట రమణా చార్యులుగారు మొదలయినవారలెత్తురని మఖ్తల స్థా నిక సంస్థయగు శ్రీఆంధ్రవాణీ గ్రంధాలయము శ్రీయు త ఎదిరె లక్ష్మయ్య శ్రేష్టిగారు ఒలయగు ప్రయత్న ములు గావించి తెరపించి యుంచి యాగిపోయిన ప్రతి కలను గొన్నింటికొర్దరు లిప్పించిరని వినుట కెంతయు సంతసమగు చున్నది. ఈయుత్సాహము క్షణభంగుర ము గాకుండుగాక యనికోరుచున్నాము

ఉదుమించిన వ్యామోహము

ఆత్మకూరి సంస్థానమునందలి పర్తిపురి గ్రామ ములో నొకవైశ్యుని భార్య యయినగురి బిడ్డలగల్గి యొక మహమ్మదీయుని ప్రేమించి పరితానమూను భర్తను వదలి వానితో హైద్రాబాదునకు బోయి తన్మతమున గలిసి మరలవచ్చి మగనిని నిర్బంధించి మహబూబు నగరము పోలీసు సబిన్స్పెక్టరు గారి యొనుట వినుదల పత్రము గైకొనిరొయెను. పాపము యయిమగురు బిడ్డలను ధర్మయును గోలుగోలున నేడ్చుచుండ, నామహమ్మదీయుని కులకాంతనియమ నవిత్యమును గోరిలు కట్టించుచుండి నినయమున కట్ట రని వ్యామోహమున ధోసతోటవంటి కాపురము పాడుచేసి యొక్క యాలిమొగనిచెంటబోయెను. అందు లకే శ్రీదేవర్షి రాక్షస ప్రకృతుల కాకారమని వర్ణిం చిరి.

పాల్వంచ సంస్థానము
(ఒక విలేఖరి)

అశ్వారావుపేట దుఃఖవార్త

ఈ సంస్థాన కార్యదర్శులగు మహారాజరాజ శ్రీ శ్రీరాజా కంజమర్ల వెంకట్రామ నృసింహారావు బహద్దరు జమీందారు వారిచెల్లిగారు, తమ రెండవ యేటకుమారులు, మనుమలు, మునిమనుమలతో సర్వ సౌఖ్యముల బడసి మొన్నటిరోజున స్వర్గయాత్ర కేగిరని తెలుపుట కెంతయు చింతిల్లు చున్నారము

డాక్టరు బాబు రావుగారు

వీరు వెలమ ప్రముఖులు అశ్వారావుపేటలో, సంస్థాన ఆసుపత్రియందు డాక్టరుగ పనిచేయు చు న్నారు వీర వచ్చినప్పటి కాలమునకే ప్రజాభి మాన మును బడసిరి హోమియోపతి వైద్యమునందు కడునిపు ణులు వీరనేకులకు రోగ నివారణ గావించి ప్రజోప కారపరులగు చున్నారు వీరాంధ్ర భాషాభిమానులు వీరి ప్రోత్సాహంబున, నొక గ్రంధాలయము కూడ యచట నూతనముగ నెలకొల్ప బడినది దీనికి వీరనేక యుద్గ్రంధము లొసంగిరి ఒక నిష్కల్మషసేవ, శాం తస్వభావము, యీ సంస్థానాంధ్రుల యభివృద్ధి కెం తయేని తోడ్పడగలవు

గోదావరి వరద

ఈ వర్షాను గోదావరి చాల విచిత్రముగ వచ్చి నది కంమాధ్య మొప్పుడిట్టి విపరీతమె వరసు గాంచ లేదు. ఈ ప్రాంతమున, వేసవి గోదావరి నాచారి కంటె యొక్కువ లోతులేదు అట్టిచోట నూతన గోదా వరి మొదటి తడ్డున ప్రహ్మాండమైన గర్జనముతో ప్ర వాహము పొర్లి అవతల యివతల గట్లను ఒకిగంటలో నీరావరు ప్రాణధనము మొంపటిని తెలుపంచలేదు దాని వదిమూడ యీ విధముగనే వచ్చెను ఈ సంస్థాన వర్తకుల కలప తెప్పలుచాల భాగము మార్గ మధ్యముననే యున్నవి ఈ యాకస్మికపు గోదావరి వరదకు తెప్ప లకు చాల నష్టము కలుగవచ్చునని వర్తకులు ఆందోళ పడుచున్నారు

ఇంకను పెద్ద స్టీమరులు సాగలేదు ఈ సంవ త్సరము చాలా స్టీమరులు రాజమండ్రినుండి పోటీగ బయలుదేరునని తెలియుచున్నది ఇక ప్రయాణి కుల కేమియు లోటుండదు

శ్రీ దేశోద్ధారకాంధ్ర భాషానిలయము
కుకునూరు

ఈ సంవత్సరమున శ్రీయుత శాస్త్రుల ప్రసాదరా యకవిగారు, చెరోగి టి వి నారాయణ రావు గారు, శ్రీయుత బుక్క పట్నం రామానుజయ్య గారు, ఉచితముగ తమ గ్రంథముల నిందలకర్పిం చెసిరి నిలయారంభమునుండి, అనేక గ్రంథముల నొ సంగుచు, నిలయమునందు గాఢాభిమానమును వెల్ల డించుచున్నట్టియు, విద్యార్థి పత్రికా సంపాదకు లగు శ్రీయుత వావిలాల గోపాల కృష్ణయ్యగారు, ఈ సంవత్సరమున ౨౦ గ్రంథముల నంపి తమ విద్యా ర్థి పత్రికా సహాయముకూడ నొసంగి, మా ప్రయత్న ములయెడ మిగుల సానుభూతిని జూపుచున్నారు బొంబాయి తెలుగు సమాచార పత్రికాధి పతులు, తమ యుగాది సంచిక నొసంగి యున్నారు పత్రి కాధి పతులచే మాతృభూమి, సభ, గ్రామసౌభాగ్య యుడు, దక్షిణాంధ్ర పత్రిక, కవిత, బ్రహ్మభారతి, సమదర్శిని, ఆయుర్వేద పత్రిక, విద్యార్థి, శైవ ప్రచా రిణి, ప్రాధమిక విద్య, దివ్యజ్ఞాన దీపిక, రంగూన్ ఆంధ్రపత్రిక, ఉచితముగ నొసంగ బడినవి వీరలంద ఱకును మా కృతజ్ఞతాభి వందనము లర్పించు చున్నా రము వీరల సహాయ ప్రోత్సాహంబులచే యీ సం స్థానాంధ్రోద్యమము నూతన వికాసముగాంచగల దని యూహించుచున్నారము కొవూరి పాలెం వెంక టరమణ అనువారు శ్రీయుత అయినాగప్ప సుం దరరామయ్యగారి గ్రంథము నచ్చిటిని చాల తక్కు వ వెలకిప్పించి యున్నారు గ్రంథకర్తలు, పత్రికాధి పతులెల్లరు, సోదరాంధ్రుల యభివృద్ధికి తోడ్పడు చుండెదరుగాక!

వార్షికోత్సవము

రెండేండ్ల నుండి, ప్రయాణ సౌకర్యము లు లేకపోవుటచే జ్యేష్ఠ మాసములో వార్షికోత్సవము జరుపుటకు వీలులేక పోయెను బ్రహ్మశ్రీ శతావధా ని వేలూరి శివరామ శాస్త్రిగారు మున్నగు ప్రముఖుల నాహ్వానింపు ప్రయత్నముతో గట్టిగ జరుగుచున్నది ఎప్పుడు జరుగునది ముందు తెలియపరచెదము

కో వెం ల నా శర్మ
కార్యదర్శి

చెన్నూరు
(ఒక విలేఖరి)

కాలస్థితి

నాలుగు సాధారణముగా కురియుచుండెను ఎండ లు తీక్ష్ణముగా నున్నవి ఇంకను పశువులు మేతకై బాధపడు చున్నవి మరియు ఈ సమయ మనుష్యుల బాధించుచున్నది

వాచనాలయము

గత రెండు సంవత్సరములనుండి వాచనాలయ మిది నామమాత్రముగా నుండెను కాని అంతరం గిక పరిస్థితులు మేడిపండుతో పోల్చదగినవిగా నున్న వి చందాదారుల సంఖ్య యధికారముగా నున్నతటి కి ఆదాయముకూడా అధికముగా నుండుటచే కొన్ని యట్టులేదు ఇందుకు ముఖ్య కారణము చందాదారు లందుత్సాహము తగ్గినదని చెప్పవచ్చునులేక, దీనికి గారవలిందలి కార్య నిర్వాహకుల దప్పు మరెం వ్వరుండురు? కావున వాచనాలయ సభ్యులు దీనిపై శ్రద్ధ వహించి యుక్త సౌకర్యముల నిర్పించెదరు గాక.

జాబులు

మ. రా. రా. గోలకొండ పత్రికాధి

పతిగారికి

ఆర్యవర్యా,

తమ పత్రిక (౧౫) సంచికలో „సంఘ సంస్కార మహాసభ” యను శీర్షికతో „ఒక ఆంధ్రుడు” వ్రాసిన వ్యాసమును చదివితిని. ఈ యాంధ్ర సోదరునకు ఈ రాష్ట్రమున ఆంధ్రుల స్థితిగతులు కొంత స్పష్టముగా తెలిసి యుండుటకు నేనెంతయు ఆనందించితిని. ముందు మీరు సోదరాంధ్రులలో ప్రబోధము కలిగింప యత్నింతురనియు, నాబోటివానికి దేశకార్యములందెక్కువ తోడ్పడెదరనియు ఆశ కలుగుచున్నది. మీరు సూచించిన నాస్వంత లోపములను గాను మీకికి కృతజ్ఞతా వందనములు. నాలోని లోపములను తొలగించుకొనుటకు యత్నించెదను

మహారాష్ట్ర సోదరులాంధ్రుల నిరుత్సాహపరచు చున్నారను ధ్వని మీరి వ్యాసములో నున్నదని పలువురు తలంచు చున్నారు. ఈ „ఒక ఆంధ్రు”ని భావ మట్టిదిగా నున్నచో అది పొరపాటని మనవి చేయుచున్నాను. సంఘ సంస్కార మహాసభకు మన ఆంధ్ర దేశములోని (౫౦౦) మంది ప్రముఖులకు ఆంధ్ర భాషయందు ఆహ్వాన లేఖలు పంపబడినవి. కార్యనిర్వాహక సభలో నాంధ్రులుండిరి. దోషము మనదే కాని మహారాష్ట్ర సోదరులు నిందార్హులు కారు. మహాసభకు ఒకనెల ముందు నుండియు ప్రతి సంచికలో నేదో విధమున మహాసభ విషయమున వార్తలు వ్యాసములు గోలకొండ పత్రికలో ప్రకటింప బడుచు నే యుండెను. జిల్లాలలోని పత్రికలందు గూడ వార్తలు వచ్చినవి. ఇంత జరిగియు నిజాం రాష్ట్రాంధ్రులు మహాసభకు చాల తక్కువగా వచ్చుటకు కారణము మనవారి యుత్సాహ శూన్యతయే కాని వేరుకాదు

హైదరాబాదులోని మహారాష్ట్ర నాయకులకు ఆంధ్రులయందు గౌరవము కలదు. ఆంధ్రులు కార్యశూరులని వారప్పుడప్పుడు ప్రస్తుతించుట వినియున్నాను. కనుక మనము మహారాష్ట్ర నాయకుల విషయమునను మహారాష్ట్ర మహాజనుల విషయమునను అపోహ పడుట తగదని మనవి చేయుచున్నాను.

తమ పత్రికలో వెలువడిన వ్యాసమునకు ఈ యుత్తరము వ్రాయుట అత్యవసరమని తలచి వ్రాసితిని. వాద వివాదము సల్పుట నాయుద్దేశము కాదని తెలుపుచున్నాను.

విధేయుడు

మా. నారాయణరావు

REG. No. N. 45. REG. No. M. 2185

గోలకొండ పత్రిక
ట్రూపుబజారు హైదరాబాదు, దక్కను
సంవత్సరము చందారు ౭-౦-౦
అర్థసంవత్సరము „ „ ౩-౧౨-౦
విడి పత్రిక ౦-౧-౬

STAMP.